ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72128
Regd. No. H/SD-6
ఉదయం •
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 249 సెం. మీ. వరకు [illegible]
కంట్రాక్టు 250 సెం. మీ. [illegible] 8-30
కంపెనీ పెండర్లు, కోర్టు నోటీసులు [illegible] 5-50
కంపెనీ ఆర్యుషోపన్యాసాలు సెం. [illegible]
ప్యానల్స్, క్యాబినెట్ 88-00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు [illegible]
(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	6-40	8-00	8-80
మూడు నెలలకు	18-20	18-00	18-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
56, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర.)

సంపుటి : 15 సంచిక 112 • సికింద్రాబాద్ 23—1—1975 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

స్పీకర్ ఎన్నిక సమస్యపై పార్టీలోని ప్రత్యర్థివర్గం సవాలును ఎదుర్కొనడానికి సిద్ధమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 22 (పి టి ఐ)

విధానసభ స్పీకర్ పదవికి తాను ఒక అభ్యర్థిని పోటీపెడుతున్నట్టు ప్రకటిస్తూ కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం విసరిన "సవాలును" ఎదుర్కొనే నిమిత్తం శాసనసభ సమావేశాలు అనంతరం యే జనవరి 27వ తేదీ సాయంత్రం 6గంటలకు జరగవలసిన్న లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని మధ్యాహ్నం ఒంటిగంటకే ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు

కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు అనుయాయులుగా పరిగణింపబడే 6గురు కాంగ్రెస్ శాసనసభ్యులు అంతకుముందు ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్రఅసెంబ్లీస్పీకర్ పదవికి తమ అభ్యర్థిని పోటీకి పెట్టనున్నట్టు వెల్లడించారు. ఆ ప్రకటన చేసిన వారిలో ఎడుగురు మాజీ మంత్రులున్నారు.

శ్రీ పిడతలరంగారెడ్డి ఆర్థిక వ్యవహారాల మంత్రి పదవిని స్వీకరించినందున స్పీకర్ పదవి ఖాళీ అయింది. జనవరి 28వ తేదీనాడు స్పీకర్ పదవికి ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ సమావేశం జనవరి 27నాడు ప్రారంభమవుతున్నది స్పీకర్ పదవికి నామినేషన్లు దాఖలు చేయడానికి ఆ రోజు సాయంత్రం 6గంటల వరకు గడువు ఉన్నది.

పార్టీ నియమావళి ప్రకారం పార్టీ యే స్పీకర్ పదవికి అభ్యర్థిని ఎన్నుకోవలసి ఉన్నదని. అనంతరం అందరూ దీనిని సమర్థిస్తారని ఈ ప్రకటన చేసిన శాసనసభ్యులు పేర్కొన్నారు. కాని ఈ పద్ధతి అంతాకుండా శాసనసభా పార్టీ సమావేశాన్ని 27వతేదీ రాయం 6 గంటలకు ఏర్పాటు చేసి అందులో పాల్గొనే నిమిత్తం ఆ రోజు అభ్యర్థిని పోటీకి నిలబెట్టడం తప్పదం లేదని వారు స్పష్టం చేశారు.

ఆ ప్రకటనను "ఒకరకమైన ఎత్తుగడ"గా అభివర్ణిస్తూ, అది తమకు ఆశ్చర్యం కలిగించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

పార్టీకి తాను బయలుదేరి వెళ్ళే ముందు విధానసభ సమావేశాలు ఆరంభమయే తరుణంలో ఇలా జరగవచ్చునని అనుకుంటూనే వున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి రేపు ఢిల్లీకి వెళ్ళనున్నారు.

"ఎవరి తప్పైనా అటువంటి ఎత్తుగడలకు తాను లొంగేది లేదు. ఆ సవాలును నేను ఎదుర్కొంటాను" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

పార్టీలో తమకు అత్యధిక సంఖ్యాకుల మద్దతు ఉన్నదని స్పీకర్ పదవికి పోటీచేయ దలచిన ఆ ఎనిమిదిమంది "ఓడిపోయి"నవి ఆయన చెప్పారు

విధానసభ స్పీకర్, విధాన పరిషత్తు చైర్మన్ డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ చైర్మన్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసేకార్యక్రమాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తమ నాయకుడు నిర్ణయిస్తారని ఆయన అన్నారు. 1969కి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం గైకొన్నదని, ఆంధ్ర పదేళ్ళ ఏర్పడినప్పటి నుండీ అదే పద్ధతి పరాయాన్ని అనుసరిస్తున్నదనీ తనకు ముందున్న నాయకులందరూ ఆ పద్ధతులకు తామే అభ్యర్థులను నిర్ణయించారనీ శ్రీ వెంగళరావు చెప్పారు

విధాన పరిషత్ చైర్మన్ పదవికి డిప్యూటీ చైర్మన్, డిప్యూటీ స్పీకర్ పదవులకూ స్వయంగా తానే అభ్యర్థులను నిర్ణయించానని, అప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పలేదని ముఖ్యమంత్రి అన్నారు.

సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినట్లు పేర్కొన్నవారిలో ఐదుగురు తమ ముఖ్యమంత్రితో మాట్లాడారనీ, తాము ఆ ప్రకటనపై సంతకాలు చేయలేదని ఖండించారనీ ముఖ్యమంత్రి ఆ తరువాత నేడు రాత్రి చెప్పారు. అదేవిధంగా మారి పది నుండీ పదిహేను మంది కూడా ఖండించగలరని భావిస్తున్నానని ఆయన చెప్పారు.

ప్రకటనపై సంతకాలు చేయని వారి పేరున సంతకాలు చేసిన వారి జాబితాలో చేర్చడానికి వాడుకలేకనో విచారణకు నిలబెట్టి వారిని పార్టీ నుండి బహిష్కరించగలమనీ ఆయన చెప్పారు.

శ్రీయుతులు సి హెచ్. వెంకటరత్నం, కె. సత్యనారాయణ, రామ్ మోహనరావు, శ్రీమతి అనందాబాయి తాము సంతకాలు చేసామనే మాట వాస్తవం కాదని ఖండించారని ఆయన చెప్పారు.

విధానసభ సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణ తనతో సమావేశమై, స్పీకర్ పదవికి అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ నాయకుని నిర్ణయానికి కట్టుబడి వుంటాననీ తి తి క పూర్వకంగా అన్నారని కూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

మార్పిలోగా చెల్లిస్తే శిస్తు బకాయిలపై వడ్డీ మాఫీకి నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

వచ్చేమార్చి నెలాఖరులోగా చెలించే భూమిశిస్తు బకాయిలపై వడ్డీ మాఫీ చేయడానికి రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా నిర్ణయించింది.

విధి పరకాల కింద ఇచ్చిన వ్యవసాయ రుణాల బకాయిలను మార్చి నెలాఖరులోగా చెల్లిస్తే వడ్డీలను రద్దుచేయడానికూడా నిర్ణయం గైకొన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పత్రికలకు చెప్పారు

ఫిబ్రవరి 17నుండి రాజ్యసభ సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 22

రాజ్యసభ సమావేశాలు ఢిల్లీలో ఫిబ్రవరి 17వ తారీఖున అవుతాయి ఈ సమావేశాలు మార్చి 21వ తేదీ వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

కిన్నార్ జిల్లాలో భూప్రకంపనలు

సిమ్లా, జనవరి 22 (పి టి ఐ)

కిన్నార్ జిల్లాలోని పూహ్ బ్లాక్‌లోను, లాహౌల్-స్పితి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ నేటి వుదయం మళ్ళీ భూమి కదిలింది. నిండుగా అనిపించే భూకంపం వల్ల ప్రమాదానికి గురియైన ప్రజానీకం భీతావహులయ్యారు

నేటి ఆదివారం రాత్రి భూకంపంలో మృతుల సంఖ్య 61కి పెరిగింది

తీవ్ర హిమపాతంవల్ల సహాయక చర్యలకు అంతరాయం సంభవించింది దీనితో సహాయాలు కొరకే వచ్చిన వందలాది మంది గురిచేరలేక వచ్చింది.

ముగ్గురు పిల్లలు, ఇద్దరు వృద్ధులూ ఆ భవనం మృతి చెందారు

స్పితి లోయ నుండి అందిన సమాచారం ప్రకారం ఆ ప్రాంతంలో భూకంపంవల్ల ఆస్తి నష్టం సంభవించినట్టు తెలిసింది

ఐదవ ప్రణాళికా కాలంలో పెద్దఎత్తు పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

కార్పొరేషన్ కార్యక్రమంపై వైర్యస్ రామచంద్రారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

రాష్ట్రాభివృద్ధికి అనుగుణమైన అనేక పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన 85 పథకాల అమలుకు ఐదవ ప్రణాళికలో సహకరించేందుకు రాష్ట్రప్రభుత్వం కార్పొరేషన్ కార్యక్రమం సిద్ధం చేసుకున్నదని కార్పొరేషన్ చైర్మన్ సి రామచంద్రారెడ్డి నేడుఇక్కడ పత్రికా విలేకరులు గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు

రాష్ట్రప్రభుత్వం 86కోట్ల రూపాయల మేర సమకూరుస్తున్న తమ సహకారం 62 కోట్ల రూపాయల పెట్టుబడి సమీకరించగలమని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పెద్ద ఫ్యాక్టరీలు, చిన్నవి, మధ్యతరగతి పరిశ్రమలు తదితర ఇతర పరిశ్రమల ఏర్పాటుకు అనుమతిస్తే తాము సహకరించగలమని ఆయన చెప్పారు

సెలెక్టివ్ పిక్చర్ ట్యూబులు, అల్లోయిలు మొదలగునవి ఏర్పాటు విషయంలో పరిశీలన పూర్తయినదని అనంతరం ఆర్థిక సంస్థలతోనూ కేంద్ర ప్రభుత్వంతోనూ కార్పొరేషన్ చర్చలు జరుపుతుందని ఆయన చెప్పారు

కార్పొరేషన్ ఆర్థిక సహాయం అందజేయవలసిన అనేక పథకాలు ఇప్పుడు సిద్ధమయినవి. వీటిలో 50 శాతంమంది ఉపాధి అవకాశం అందగలదనీ ఆయన చెప్పారు

ఐదవ ప్రణాళికాకాలంలో పెద్ద పెట్టుబడితో కార్పొరేషన్ చేపట్టిన సంబంధించిన పథకాలకు అనుమతించినదనీ, దానివల్ల 175కోట్ల రూపాయల పెట్టుబడి సమకూరిందనీ ఆయన అన్నారు

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటు చేయాలనే విధానాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోనూ ఆరు పెద్ద పారిశ్రమలు నెలకొల్పుతున్నట్టు ఆయన చెప్పారు.

మనిలాలో అగ్నిప్రమాదం 42 మంది మృతి

మనిలా, జనవరి 22 (రాయిటర్)

మనిలాలోని బాణంతస్తుల భవనంలో నేడు అగ్ని ప్రమాదం సంభవించగా సుమారు 42మంది మృతిచెందారు వారిలో అందరూ కాగా వారిలో, స్త్రీలేనని అగ్ని మాపకదళ అధికారులు తెలిపారు

"పిగ్"లు తయారుచేసే అమెరికన్ సంస్థలో పనిచేసే స్త్రీలు, దద్దుపుతుంటున్న బాధితులే మృతులలో అధిక సంఖ్యలు కనిపించి 70మందికా గాయపడినట్టు భావిస్తున్నారు.

డిప్యూటీ సివిల్ సర్జన్ ఉద్యోగాల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

సివిల్ అసిస్టెంట్ సర్జనుకు సివిల్ సర్జనుకు మధ్య డిప్యూటీ సివిల్ సర్జనుని కొత్త ఉద్యోగ స్థాయి ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం నేడు నిర్ణయించింది

600-1000 రూపాయల జీతం స్కేలు గల ఇటువంటి పద్ధ ఉద్యోగాలను ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నారు

దీనివల్ల సంస్థలు జనరల్ ఆస్పత్రులలో కీలకమైన ఉద్యోగాల స్థానాలు పెంచడానికికూడా మంత్రివర్గం నిర్ణయించింది

సరీన్‌కు బీహార్ గవర్నర్ పదవి లభించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

గుజరాత్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ బీహార్‌గవర్నర్‌గా నియమించబడ్డారని తెలియవస్తున్నది

బీహార్ గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారీని శ్రీ ఖండూభాయిదేశాయిస్థానే ఆంధ్ర పదేళ్‌గవర్నర్‌గా ఎంపిక చేస్తారని అనుకుంటున్నారు

శ్రీ దేశాయి పదవీ విరమణ చేసిన నియమం పాత్రకులకు తగినదు

ఖిండూబాయ్ దేశాయ్‌కి అధికార లాంఛనాలతో మనంగా వీడ్కోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 22

గవర్నర్ పదవి విరమణ చేయబోతున్న శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ మనంగా అధికార లాంఛనాలతో వీడ్కోలు చెప్పారు ఈ సందర్భంగా పెరిగి బలాల గౌరవ వందనం, గౌ మ్మ కాల్పులు ఏర్పాటు అయినాయి

ఖండ్ బరదు, చదంపల్ గాంధీలోపోలో సమావేశాన్ని శ్రీ దేశాయ్ ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు, రాష్ట్ర పభుత్వ ప్రధాన కార్యదర్శి, శ్రీ భగవాన్‌దాస్ ఐ. పి. ఎస్ శ్రీ అలన్ సలామ్‌వార్. ఆంధ్ర పదేళ్ ఏరియా సైనికాధికారులు తదితరులు వీడ్కోలు చెప్పారు

రాష్ట్రమంత్రులు, ప్రాంతీయ అభివృద్ధి సంస్థల అధ్యక్షులు ప్రధాన న్యాయమూర్తి అదితర ప్రముఖులుకూడా వచ్చారు.

శ్రీ దేశాయ్ పదవీకాలం జూన్ 25తో సమాప్తమవుతుంది.

'ఫ్రీప్రెస్' గ్రూపుపత్రికా సిబ్బంది సమ్మె విరమణ

కోల్కత్తాపై సస్పెన్షన్ ఉత్తర్వుల ఉపసంహరణ

కొలంబో, జనవరి 22 (పి టి ఐ)

కొలంబోలోని "ఫ్రీ ప్రెస్" గ్రూపు పత్రికల సిబ్బంది చేస్తున్న సమ్మె ఏ మంగళవారం అర్థరాత్రి తీరిన సిబ్బంది సమస్యల అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎ. కొల్లాబ్బుర్ నేడిక్కడ ప్రకటించారు

"ఫ్రీ ప్రెస్ జర్నల్" అసిస్టెంట్ ఎడిటర్, ప్రత్యేక నిపుణుడు, అఖిల భారత పర్యటకుడు అన్ని సిబ్బంది సమస్యల అధ్యక్షుడు శ్రీ ఎస్ బి కోల్కత్తా సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరించుకుంటారు. అయితే ఆయనపై వచ్చిన ఆరోపణలు గురించి దర్యాప్తు జరుపుతారు

సిబ్బంది యావన్మందికీ ఈ ఉత్తర్వులు ప్రకారం వెంటనే 40రూపాయల జీతాన్ని తాత్కాలిక సహాయం లభిస్తుంది

పొగాకు అమ్మకం ధర నిర్ణయంపై చర్చ— ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్ జనవరి 22 (పి టి ఐ)

రాష్ట్రంలో 1974 జిల్లాకు పొగాకు సంబంధ అమ్మకంధర నిర్ణయం తీసుకొనడానికి ప్రభుత్వం ఈ నెల ఆఖరులోగా పొగాకు వర్తకులు, ఉత్పత్తిదారుల సమావేశంలో చర్చిస్తానని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పొగాకు ఉత్పత్తిదారుల ప్రతినిధులకు హామీ ఇచ్చారు

ఈ సంవత్సరం పొగాకు పండించు రైతులు అమ్మకంధర నిర్ణయం జనవరిలోనే పొగాకు పంటపై అధారపడిన సుమారు 6 వేల కుటుంబాలు ఏటికి రకరకాల తూలిక పద్ధతి దుర్భరమౌతుందనీ తద్వారా పొగాకు సాగుకూడా తగ్గిపోతుందనీ హామీ ఇస్తూ ప్రభుత్వం నల్లారి జిల్లాకు చెందిన 56 మంది వర్తకులు పొగాకు ఉత్పత్తిదారుల విన్నపం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధికారి శ్రీ పరకాల రంగారెడ్డి వ్యవసాయమంత్రి శ్రీ జె లక్ష్మీరావుకు వివరించుకొని సమావేశం సమర్థవంతమని సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

పొగాకు అమ్మకంధరను గురించి తగు నిర్ణయం తీసుకొనేవరకూ పొగాకు ఉత్పత్తిదారుల తమవద్దనున్న పొగాకును అమ్మజూపరాదని ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ టి. వి. కదరరెడ్డి విజ్ఞప్తి చేశారు

ఇరవై లక్షల టన్నుల సిమెంట్ ఎగుమతికి ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

మధ్యప్రాచ్యంలోను ఆగ్నేయ ఆసియాలోను సిమెంట్ ఎగుమతికి ప్రభుత్వం చేసే కృషిలో ఎదురైన కాంట్రాక్టులు అమలు 1975-76లో పది లక్షల టన్నుల నుండి ఇరవై లక్షల టన్నుల వరకు సిమెంట్ ఎగుమతిచేసే అవకాశాలు ఏర్పడవచ్చు.

మధ్య ఆసియాకు పరిశ్రమల టన్నుల సిమెంట్‌ను ఎగుమతి చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు పారిశ్రామిక అభివృద్ధి శాఖ, ప్రభుత్వ రంగపు కార్పొరేషన్ సిమెంట్ పరిశ్రమ సమీక్షాధికారి వరం ఈ లక్ష్య సాధనకు ఇరాన్, ఇరాక్, టర్కీ, అండ్ ఎమిరేట్స్, మస్కాట్ ఒమన్ తదితర దేశాలకు త్వరలో నిర్మాణమవుతుంది ఈ పరిస్థితివరం ఆ దేశాలకు పంపిన సిమెంటుకు కాంట్రాక్టులు సరఫరా చేయవలసినవాళ్ళని ఏర్పరచుకొని వస్తుంది ఇట్టి పరిస్థితివరమే పాకిస్థాన్ సింగపూర్, మలేసియా కాంబోడియా వీటికి సిమెంట్ పంపిస్తున్న ఇతర ఆగ్నేయ ఆసియాదేశాలకు వెళ్ళే అక్కడి మార్కెట్టులలో సిమెంటు అవసరాలను బట్టిచూసి సిమెంట్ ఎగుమతులకై కంట్రాక్టులు తీసుకుంటే వస్తుంది

గత సంవత్సరం సిమెంటు పరిశ్రమ లాక్‌మధ్య పాత్రం మార్చిలో బంగ్లాదేశ్‌కు మూడులక్షల టన్నుల సిమెంట్‌ను ఎగుమతి చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నది ఇందులో రాబోవు మూడులక్షల టన్నుల ఇరాన్ కొనుగోలు చేసింది మిగిలిన లక్షన్నర టన్నుల బంగ్లాదేశ్‌కు 84వేలకు 84 వేల టన్నులు బంగ్లాదేశ్‌కు 84వేలకు టన్నులు మస్కాట్‌కు ఒమన్‌కు 26 వేల టన్నులు బహ్రెయిన్ ఎమిరేట్స్‌కు 29 వేల టన్నుల సిమెంటును సరఫరా చేయవలసి ఉన్నది

1975-76లో ఇరాక్‌కు లక్షన్నర టన్నుల సిమెంటును ఎగుమతి చేయడానికి కాంట్రాక్టులు వచ్చాయి ఇరాన్‌లోనే మరో 5 లక్షల టన్నుల సిమెంటు ఇరాక్ కొనుగోలు చేయవలసి ఉన్నది

పిన్సిపాల్ హోదాపై సమ్మెవిరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 22

ఉస్మానియా వైద్యకళాశాల మూడవ సంవత్సరం విద్యార్థులు ఈ నెల 18వ తేదీన ఆరంభించిన సమ్మెను విరమించుకొని ఆ రోజు విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడానికి ఒప్పుకున్నారు. ఈ సమ్మెకు ప్రధాన కారణం పిన్సిపాల్ తమకు తాత్కాలికంగా ఇచ్చిన హామీలు అమలుపరచకపోవడమే అని విద్యార్థులు ఆరోపించ

పంచాంగం

గురువారం - జనవరి 23

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సరి పుష్య శుక్ల దశమి ఉదయం గం. 9.28 నిండ వరకు తదుపరి ఏకాదశి కృత్తిక. ఉదయం గం. 11.10 నిండ వరకు. తర్వాత రోహిణి వర్జ్యం రాత్రి (తెల్లవారు జామున) గం. 2.45 నిండ నుండి గం. 4.18 నిండ వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు, భూములు కొనుగోలు చేయుటకు విహారంగసభలకు శుభము

వ్యాపార రంగము:- వెండిబంగారములు స్థిరాస్తులు షేర్ ధర హెచ్చును నూనెలు నూనెగింజలు పత్తి జనపనార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, జనవరి 23

నడుస్తున్న నాటకం

స్మగ్లర్లు సంఘటితులు అందరూ పూర్తిగా మరచిపోయారు:- వాళ్ళ ఊసుకూడా ఇప్పుడెవరూ ఎత్తడంలేదు:- మొత్తం ఆ వ్యవహారం మరుగునపడి ప్రజల మనస్సు నుండి తుడిచిపెట్టుకు పోయింది;- అతిముఖ్యమైన విషయాలను కూడా జాతి ఎంత త్వరగా మరచిపోగలదో తెలుసుకోవడానికి ఇదొక దాఖలా:— కొద్ది మాసాల క్రితమే స్మగ్లింగ్ సమస్య మొత్తం దేశాన్ని ఒక వూపువూపేసింది:- ఉవ్వెత్తుగా ఒకకెరటంలేచి అందరిని ఉక్కిరి బిక్కిరి చేసింది:- ఓహో, ఎన్ని అరెస్టులు! ఎన్ని కథలు! దేశానికి రెండుమూడు మాసాలపాటు స్మగ్లింగ్ వినోదకార్యక్రమాలపాలు తప్ప మరొక ధ్యాస లేకుండా పోయింది:- పత్రికలనిండా అవే వార్తలు:-స్మగ్లర్ల కథలతో పేజీలకు పేజీలే నిండిపోయాయి:- స్మగ్లింగ్ వ్యాపారాన్ని అణచివేసి తీరతామని నాయకుల భీష్మ ప్రజ్ఞలు పతాక శీర్షికలలో కనపడేవి:- అంత సంరంభమూ హఠాత్తుగా ఆగిపోయింది — ఇప్పుడు తలుచుకొంటే అదినిన్న మొన్నటి కథవలెగాక క్రిందటి శతాబ్దపుకథవలె అనిపిస్తుంది:- మన అవగాహనకు అంతదూరమైంది:- దశన్ల కొద్దీ స్మగ్లర్లను అరెస్టుచేసామాగదా వాళ్లందరూ ఇప్పుడేమైనారు? ఎక్కడున్నారు? నిన్నటి బాటియాలు, మీర్జాలు, ఇంకా నిర్బంధంలోనే ఉన్నారా? లేక, విడుదలై యథాప్రకారం తమ వ్యాపారం చేసుకొంటున్నారా? ఎవరికి తెలుసు? అడిగినా చెప్పేదెవరు? ఏ విషయమైనాసరే మనదేశంలో ప్రజలు ఇదే మరచిపోతారు:- వాళ్లకు క్షణికానుభవాలేముఖ్యం:- అందువల్లనే బలమైన ప్రజాభిప్రాయమంటూ లేకుండా పోయింది:- ఈ బలహీనతను కనిపెట్టిన పాలకులు ప్రజల్ని అడుగడుగునా మభ్య పెట్టగలుగుతున్నారు:-

అధికధరలసంగతి ఇప్పుడు అందరూ పూర్తిగా మరచిపోయారు:- వాటిగురించిమాటాడుకోవడం కూడా మానేసారు:- ప్రయోజనం లేదని తెలిసాక మాట్లాడడం దేనికి? ఏదో విషయంలో కూడా దేశంలో విన్నగాక మొన్న పెద్ద దుమారం రేగిరేగింది:- ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమాలూ, ఊరేగింపులూ జరిగాయి:- జనం ఆగ్రహించారు! పాలకుల్ని విమర్శించారు, అరిచారు, ఆవేశం తెచ్చుకొన్నారు:- అఖరుకి కాంగ్రెస్ పార్టీకి పరమ విధేయంగా ఉండే మితవాద కమ్యూనిస్టుపార్టీకూడా యదాశక్తి ధరల వ్యతిరేక ప్రదర్శనలు ఏర్పాటుచేసి ప్రజల అసంతృప్తిని అదుపులో పెట్టి పాలకులకు తోడ్పడింది:- మొదట్లో పాలకులు విమర్శకులందరిని ఘాటుగా మందలించేవారు;- ధరల పెరుగుదల ఒక్క మన దేశంలోనే కాదని, అది ప్రపంచ వ్యాప్త పరిణామమని కనుక భరించాలని వివరించేవారు;- ప్రజల అసంతృప్తి ఎక్కువయే సరికి పేటు విరాయించి కొంచెం దిగి వచ్చారు:- అధికధరల నిరోధానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తుందని పుష్కలంగా హామీ లివ్వడం ప్రారంభించారు:- బ్లాక్‌మార్కెట్ వ్యాపారుల్ని తదితర సంఘవిద్రోహ శక్తుల్ని కనీసం బాహాటంగానైనా హెచ్చరించారు;- జీవనావసర వస్తువులు మార్కెట్ నుండి అదృశ్యమవడం ప్రారంభించేసరికి ఇక గత్యంతరంలేక పాలకులు లాంఛన ప్రాయంగా అక్రమ నిల్వదారులమీద దాడులు జరిపి నాలుగు సబ్సిడీశ్శుల్ని, నాలుగు వనస్పతి డబ్బాలను పట్టుకొని వాటికే ఘనంగా ప్రచారం చేసారు:- బట్టల మిల్లుల వారు కంట్రోలు వస్త్రాలను ఇతోధికంగా ఉత్పత్తి చేయాలని, సబ్బుల కంపెనీలవారు "ప్రజల సబ్బులు" తయారుచేసి, సరసధరకు విక్రయించాలని ఆదేశాలు ఇచ్చారు - బట్టల మిల్లులవారు జాతరుచేయలేదు గాని సబ్బుల కంపెనీలవారు మాత్రం ప్రజల మీద అక్కసు తీర్చుకోడానికి చౌకసబ్బులు తయారుచేసి ప్రజలకు అందించారు:- నాణ్యంలో అవి పసందు మొత్తం మీద కొత్తప్రమాణాలు సృష్టించాయి:- ప్రజల ఉద్రేకాలు చల్లారిపోవాక్రమంగా అలసట వచ్చాక ప్రభుత్వం యథాప్రకారం ధనిక స్వాములను బుజ్జగించి వాళ్లకు సుఖంచేకూర్చడానికి సకల సహాయాలూ చేసింది:-వనస్పతిమీద కంట్రోలు ఎత్తివేసింది:- చక్కెర ఉత్పత్తి దారులకు రకరకాల మినహాయింపులు ఇచ్చింది;- ఒకవంక ఇవన్నీ చూసూ మరొక వంక ప్రజల్ని వంచించడానికి భారీ ప్రచారం లేవదీసింది:- పెట్టుబడిదారీ వర్గాల ప్రచార సాధనంగా ఉపయోగించే భారీ పత్రికల వాళ్లందరూ అకస్మాత్తుగా ఒక శుభ మూహూర్తాన దరలు తిరోముఖం పట్టాయని బహ్మాండమైన ప్రచారం ప్రారంభించారు:- ప్రభుత్వం తరపున నగారా మోగించే ఆర్థికశాస్త్రనిపుణులూ; గణాంక విశారదులూ ఎవేవో అంకెలు ఏకరువు పెట్టి కొన్ని పారిశ్రామిక ముడి పదార్థాల ధరలు పేర్కొని రసాయనిక ద్రవ్యాల ధరలు ఉదహరించి అవి స్వల్పంగా తగ్గాయి కాబట్టి జీవనావసర వస్తువుల ధరలన్నీ మాసానికి 8 శాతం చొప్పున పడిపోతున్నాయని ప్రజలకు నూరిపోయడం ప్రారంభించారు:- ఇక లాభంలేదని ప్రజలు చేతులెత్తి దండం పెట్టేసారు:- ప్రభుత్వాన్ని దారికి తీసుకురావడం తమతరం కాదు:- ప్రతిమదిం చడం అంతకంటే అసాధ్యం:- పెరుగుతున్న ధరలు తరుగుతున్నాయని నిజాన్ని తల కిందులుగానే సే ప్రచారానికి ప్రజలు మూర్ఛపోయి, ఎలాగో తేరుకొని కాలక్షేపం చేస్తున్నారు:-

నల్లధనం గురించిమాటాడడం ఇప్పుడెవరూ మాటాడటంలేదు:- పన్నులఎగవేత సమస్యఅందరూ పూర్తిగా మరచి పోయారు:- స్మగ్లర్ల అరెస్టులు జోరుగా జరిగే సమయంలో, ఆదాయం పన్ను అధికారులుకూడా జోరుగాకొన్నిదాడులు జరిపి గుప్త ధనాన్ని బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు:- అప్పట్లో దాడులు ముమ్మరంగా జరిగాయి:- దుర్గంధపూరితమైన ఆర్థిక వ్యవస్థలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు ప్రాణం లేచి వచ్చినట్లయింది:- ప్రభుత్వంలో నిజంగా పరివర్తన వచ్చిందనీ, ఆర్థిక రంగంలోని కల్మషాన్ని కొంతవరకైనా సర్దుబాటుచేయడానికి పాలకులు ముందుకు వచ్చారని ప్రజలు ఆశపడ్డారు:- ప్రభుత్వం నల్లధనం ఉత్పత్తి వల్ల మొత్తం జాతీయ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైంది:- దేశమే దివాలా తీసే స్థితికి వచ్చింది:- పాలకులు పశ్చాత్తాపం ప్రారంభించారని ప్రజలు భావించారు:- ఇంతలో హఠాత్తుగా దాడులు ఆగిపోయాయి:- కారణం ఎవరికి తెలియదు:- ప్రభుత్వం మాట వరుసకైనా ఏదీ చెప్పలేదు:- అంతవరకూ నల్లధనం గురించి పత్రికల సిండికేట్ వ్యాసాలు తెగ కాసిన రాజకీయ వ్యాఖ్యాతలు కలాలు కూడా హఠాత్తుగా ఆగిపోయాయి:- ఆ ఊసు ఎత్తడం మానేసారు:- జాతీయ పత్రికలవారూ మేధావులూ వ్యాఖ్యాతలూ అందరూ ఒక్కసారిగా దేశంలోని సమస్యలను ఒకమూలకునెట్టి ఖండాంతరాలవైపు దృష్టి సారించారు — మనదేశంలో పరిణామాలకంటె బెజ్నేవ్ ఆరోగ్యం, చౌఎన్‌లై రాజకీయ భవితవ్యం, టాంజానియాలో మొక్కకొన్నపట, టిబెట్టులో రాజకీయ వాతావరణం-ఇవన్నీ మనకు ప్రముఖ సమస్యలై కూర్చున్నాయి:- హిందూ మహా సముద్రాన్ని శాంతి మండలంగా ఉంచడం మన దేశ ప్రజలకు అతిప్రధాన సమస్యగా చిత్రిస్తున్నారు:- నిజానికి మన జాతీయ రాజకీయ రంగం కంటె హిందూ మహా సముద్రం ఇవాళ ప్రశాంతంగా ఉంది:-ఇప్పట్లో దానికి ఇబ్బంది ఏదీ రాబోదు:- ఐనాసరే, మన రాజకీయనేతలందరూ ఆ ఒక్క సమస్యను తీసుకొని అదేపనిగా కల్పంలో నూరుతున్నారు:- బీహారు రాజకీయ వాతావరణం కంటె టిబెట్టు రాజకీయ వాతావరణం ఎక్కువ ముఖ్యమైపోయింది:- పాలకవర్గం వారందరూ కలసి ఇలా బుద్ధి పూర్వకంగా ప్రజల దృష్టిని ఇలాకెట్లో మళ్ళిస్తున్నారు:— పాలకుల వంచనా శిల్పాన్ని ప్రజలు పూర్తిగా గ్రహిస్తే బాగుండునుగాని, గ్రహించినా చేసేదేమున్నది?

జయప్రకాశ్ ఉద్యమానికి మూలమైన సమస్యల పరిష్కారానికి కృషి

కేంద్ర మంత్రి మోహన్ ధారియా సూచన

పూనా జనవరి 22 (పి టి ఐ)

బీహార్ విధానసభ రద్దు విద్యాసంస్థల బాయికాట్ వంటి జయ ప్రకాశ్ నారాయణ కోర్కెలతో తాము ఏకీభవించక పోయినా, అవినీతి ఎన్నికల సంస్కరణ, నిరుద్యోగంవంటి మూల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదని కేంద్ర పశుసంగ్రహ వసతిశాఖ సహాయమంత్రి మోహన్‌ధారియా నేడు అభిప్రాయపడ్డారు

రెండు రోజుల మకాంపై రేపు ఇక్కడికి జయ ప్రకాశ్ నారాయణ్ రానున్న సందర్భంగా పత్రికా విలేకరులు మోహన్ ధారియాను కలుసుకోగా ఆయన వివరంగా తెలిపారు సర్వోదయ నాయకుడు జయ ప్రకాశ్ నారాయణ్‌కు కాంగ్రెస్ వాదులు తగుగౌరవాన్ని ఇవ్వగలరని జయ ప్రకాశ్ వ్యతిరేక ప్రదర్శనలు జరుపకూడదని యువజన కాంగ్రెస్ నిర్ణయించినదని జయప్రకాశ్ నారాయణ్‌కు రేపు మధ్యాహ్నం ఇచ్చే పౌరసన్మానానికి పూనాయునివర్సల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సభ్యులు 24 మంది హాజరుకాగలరని మోహన్‌ధారియా అన్నారు

దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత తీవ్ర పరిస్థితిని దృష్టిలో ఉంచి తగు పరిష్కార మార్గాలను అన్వేషించడానికి ప్రధాని జాతీయ నాయకుల చర్చలు జరుపడం అగునని మిత్రమ పక్షప్రభుత్వంకాని ఆకస్మిక ఎన్నికలు లేక అవకాశవాద పొత్తులు పరిష్కారం కావని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలను ఉమ్మడిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు

కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశాన్ని ఎదుర్కొనే ఈ సమస్యలను వివరంగా పరిశీలించలేదని తాము భావిస్తున్నామని. సర్వోదయ నాయకుడు జయ ప్రకాశ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పరిస్థితిని అర్థంచేసుకోనడం లేదు నిందారోపణలు చేసుకోనడంవల్ల ప్రజల కష్టాలు పరిష్కారం కాబోవని కేంద్రమంత్రి మోహన్ ధారియా అన్నారు

ధరలు తగ్గనిపక్షంలోతాను పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయగలనని ఈ నెలకు చేసిన ప్రకటనను ఆ పిమ్మట తాను ఆ ప్రకటన చేసిన తర్వాత ప్రభుత్వం ధరల పెరుగుదల నిరోధానికి పెక్కు చర్యలు తీసుకొన్నదని ధరలు తగ్గకపోయినా పెరుగలేదని తాము ఆశిస్తున్నామని మోహన్‌ధారియా అన్నారు. కాంగ్రెస్ ఒక్కటి దేశాన్ని ముందుకు నడుపగలపార్టీ అనీ, జయ ప్రకాశ్ చెప్పే పార్టీ రహిత ప్రజాస్వామ్యంలో నమ్మకం లేదని మోహన్ ధారియా అన్నారు జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో యువకులు పాల్గొనేలా చేయాలని నిరుద్యోగాన్ని పరిష్కరించాలని, అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని విద్యావిధానంలోను ఎన్నికల విధానంలోను మార్పులు తేవాలని ఆయన కోరారు

విద్యార్థుల సస్పెన్షన్

(1వ పేజీ తరువాయి)

ముందు నేడు విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు

వైద్య విద్యార్థుల సంఘం కన్వీనర్ ఎన్ వెంకటరమణ ఒక ప్రకటనలో పోలీసులు 20మంది విద్యార్థి నాయకులను తమ కస్టడీలోకి తీసుకున్నారని బలప్రయోగంచేసి సిగరెట్లూ తెదరగొట్టారని తెలియజేశారు

రాష్ట్ర పౌరహక్కుల కమిటి ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వరు ఒక ప్రకటనలో ఎం. ప్రసాద్, శేషిరెడ్డి అనేకమంది వైద్య విద్యార్థులను ఈనెల 19న తెల్లవారుజామున నిర్బంధించారని, వారిని మెజిస్ట్రేటు ముందు హాజరుపరచలేదని తెలిపారు

మెజిస్ట్రేటుముందు హాజరు పరచకుండా ఏవిద్యార్థిని నిర్బంధంలో ఉంచలేదని పోలీసువారు తెలుపుతున్నారు. తాము ఒక విద్యార్థిని మాత్రం అరెస్టుచేసి 24 గంటలలోగా మెజిస్ట్రేటుముందు హాజరుపరచినట్లు వారు తెలిపారు.

ఈరోజు ప్రదర్శనలో 27 మంది విద్యార్థులను తమఅదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉస్మానియా వైద్యకళాశాల ఆవరణలో రాడికల్ విద్యార్థులపై విద్యార్థి సంఘాలు సాగిస్తున్న గూండాయిజాన్ని నిరసిస్తూ శ్రీ నరసరావు, సికింద్రాబాద్ కుట్రకేసులోని ఇతర నిందితుల నేడొక ప్రకటనలో ఖండించారు రాడికల్ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని. కళాశాల ఆవరణనుండి పోలీసులను ఉపసంహరించాలని వారు కోరారు విద్యార్థుల గదులలోకి పోలీసులు ప్రవేశించి పుస్తకాలు ఎత్తుకు పోతున్నట్లు తలిసినదని ఇది అత్యంత గర్హనీయమైన విషయమని వారు అన్నారు.

ఆర్డీవో పోలీస్ సైదన్ ముందు నేడు జరుగుతున్న ప్రదర్శనలు జరిపి విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీని ఖండిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ కన్వీనర్ శ్రీ ఎన్ వెంకటరమణ, రాష్ట్ర ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణనేడు విడివిడిగా ప్రకటనలు చేసారు

సికిందరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా పుల్లారెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 22

సికిందరాబాద్ మునిసిపల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీ కె పుల్లారెడ్డి నేడు పదవీ బాధ్యతలను స్వీకరించారు శ్రీ రెడ్డి ఇదివరకు పుత్తర విజయవాడ మండలం పాతియు డెరెక్టరీగా పని చేశారు. సికిందరాబాద్‌లో ఆయన ఇదివరకు అసిస్టెంట్ లైసెన్సింగ్ ఆఫీసర్‌గా పని చేశారు అంతే. ఇటీవల సర్కిల్ అసిస్టెంటు కమిషనర్‌గాకూడా పనిచేశారు. హౌసింగ్ బోర్డు అసిస్టెంటు సెక్రటరీగా, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్‌గా కూడా ఆయన పని చేశారు

విశాఖ డ్రైడాక్ తూర్పుగోడ పని ప్రారంభం

విశాఖపట్టణం జనవరి 22 (పి టి ఐ)

ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ టాంజనీర్ ఇన్‌చీఫ్ లిఫ్టినెంట్ జనరల్ ఎస్. దాస్ నౌకాదళ తూర్పువిభాగం డ్రైడాక్ పశ్చిమ గోడ నిర్మాణానికి ప్రారంభోత్సవ చేశారు మూడురోజుల మకాంపై వచ్చిన లిఫ్టినెంట్ జనరల్ దాస్ నౌకాదళ తూర్పువిభాగపు విశాఖ కార్యాలయాలను సందర్శించారు నౌకాదళ తూర్పువిభాగం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ కె. ఎల్. కులకర్ణితో చర్చలు జరిపారు

ఆషూర్‌ఖానా నుండి దొంగిలించిన కత్తి, డాలు స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 22

మీరాలంమండీలోని అల్వాములాఖ్యలోని ఆషూర్‌ఖానా నుండి దొంగిలింపబడిన అలీఖాన్ అనే కత్తిని, సైదర్ అనే డాలును నగర నేరపరిశోధకశాఖవారు దొరకించుకొనగలిగారు ఇవి దాదాపు 500ఏండ్ల క్రిందివని వాటివిలువ ఐదువేల రూపాయల వరకుండొచ్చని తెలుస్తున్నది ఇవి జనవరి 16వ తేదీ రాత్రి అపహరింపబడినవి బోలారం సమీపంలోగల బాంక్ పక్క ఇమామెఆజమ్ మసీదు సమీపంలో వదిలివేయబడి వున్నట్టు సమాచారం అందగానే కర్ఫ్యూ బాంచ్ పోలీసులు వెళ్ళారనిని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు

కుట్రకేసు 28వ తేదీకి వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 22

సికిందరాబాద్ కుట్రకేసు నేడుముగ్గురు నిందితులు గైర్ హాజరైనందున జనవరి 28వ తేదీకి వాయిదాపడినది. ఆముగ్గురు నిందితులు నిరాహారదీక్ష చేస్తున్నారు నిందితుల తరపు న్యాయవాది శ్రీ పి వెంకటేశ్వరు వాదించారు. కుట్రకేసును విచారణకు పంపుమా నేడు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ వెంకటరావు ఉత్తర్వు చేయవలసి ఉంటేను

సమష్టివ్యవసాయ క్షేత్రాల అభివృద్ధికి చర్యలు

సాంఘిక సంక్షేమదినం సందర్భంగా వివిధ జిల్లాలలో కార్యక్రమాల అమలు

హైదరాబాద్, జనవరి 22

మెదక్‌జిల్లా సిద్దిపేట పట్టణంలో ఈ నెల 19వ తేదీన సాంఘిక సంక్షేమ దినోత్సవం సందర్భంలో ఉదయం ప్రభాత ఫేరీ జరిగింది హరిజనవాడను హరిజనుల గృహాలను శుభ్రం చేశారు హరిజనుల బాలబాలికలకు స్నానం చేయించి వారికి పలకలు పుస్తకాలు పంచిపెట్టారు

తహసీలు కార్యాలయంలో సంగీతపు పలకు దొందిన 84మంది హరిజనులకు పొన్నాలకు దొందిన 24మంది హరిజనులకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్ పటాలు ప్రదానం చేశారు

ఇదే సిద్దిపేటసమితిలోని లింగారెడ్డిపల్లిగ్రామంలో అన్నికులాలవారుకలిసి ఉదయం ఊరేగింపు జరిపారు ఊరేగింపునకు సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటగోపాలరెడ్డి బి డి వో వహమ్మద్ జానీర్ హుసేన్ నాయకత్వం వహించారు. ఊరేగింపు అనంతరం జరిగినసభలో హరిజన రైతులకు ఎడ్లవులు పంచిపెట్టారు

పెద్దూరుకులాల ఆర్థిక సహాయ సంస్థ పెట్టుబడితో ఇండియన్ బ్యాంకు రుణ సహాయంతో రెండు సేద్యపుబావుల త్రవ్వకం ప్రారంభించారు

రేపు కోదూరు గ్రామంలో హరిజన హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, నోటు పుస్తకాలు పంచిపెట్టారు ఈ గ్రామంలోని హరిజన రైతులకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఎడ్లవులు పంచిపెట్టారు

ఖమ్మం పట్టణంలోని సమష్టి వ్యవసాయ క్షేత్రం సభ్యులైన 82 మంది రైతులకు విద్యాలోదనకై మరిపడగలో ఒక వయోజన విద్యా కేంద్రాన్ని ప్రారంభించారు హరిజన వాడను శుభ్రం చేశారు పెద్దూరు బాలబాలికలకు ఆర్థిక సహాయ కార్పొరేషన్, ఇండియన్ బ్యాంకుల రుణ సహాయంతో ఈ పంపు సెట్టు జరిపారు చేశారు

సమితిలోని మూడు గ్రామాలలో బావులని రైతులకు ఇచ్చిన ప్రభుత్వ భూములలో వట్ సూత్ర పథకం నిధుల ముడి లభించిన 60 వేల రూపాయల వ్యయంతో మూడు సామూహిక సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన వాడలలో బోరింగ్ బావుల పంపు సెట్టు మరమ్మతు చేయించారు

పనాపూర్‌లో వయోజన విద్యా కేంద్రం ప్రారంభించారు అలీపూర్ గ్రామం హరిజన వాడలో విద్యుద్దీపాలు నెలకొల్పారు. హరిజన రైతులకు ఎడ్లవులు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు హరిజన వాడలను శుభ్రం చేశారు. హాస్టళ్లలోని బాలబాలికలకు పుస్తకాలు పలకలు దుస్తులు పంపిణీ చేశారు

సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సమష్టి వ్యవసాయ క్షేత్రం రైతులకు శాసన సభ్యుడు శ్రీ బాగారెడ్డి ఇదే సమావేశంలో ఐదు ఎలక్ట్రిక్ పంపు సెట్లు పంపిణీ చేశారు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇండియన్ బ్యాంకుల రుణ సహాయంతో ఈ పంపు సెట్లు జరిపారు చేశారు

సమితిలోని మూడు గ్రామాలలో బావులని రైతులకు ఇచ్చిన ప్రభుత్వ భూములలో వట్ సూత్ర పథకం నిధుల ముడి లభించిన 60 వేల రూపాయల వ్యయంతో మూడు సామూహిక సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన వాడలలో బోరింగ్ బావుల పంపు సెట్లు మరమ్మతు చేయించారు

పనాపూర్‌లో వయోజన విద్యా కేంద్రం ప్రారంభించారు అలీపూర్ గ్రామం హరిజన వాడలో విద్యుద్దీపాలు నెలకొల్పారు. హరిజన రైతులకు ఎడ్లవులు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు హరిజన వాడలను శుభ్రం చేశారు. హాస్టళ్లలోని బాలబాలికలకు పుస్తకాలు పలకలు దుస్తులు పంపిణీ చేశారు

సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సమష్టి వ్యవసాయ క్షేత్రం రైతులకు శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ఈ సందర్భంలో పసంగిస్తూ సేద్యానికి అదునికి పద్ధతులు అవలంబించాలని హరిజన రైతులకు హితవు చెప్పారు.

రెండు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు పంచిపెట్టారు.

రాయికల్ గ్రామంలో మూడు సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన రైతులకు వందలసాల రసాయనిక ఎరువులు పంచిపెట్టారు. 503 హరిజన కుటుంబాలకు కుట్టుబాలకు వివేశన స్థలాల పట్టాలను శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రదానం చేశారు. 11 మంది హరిజనులకు సేద్యపు భూముల పట్టాలను తహసీల్దారు శ్రీ వెంకట్రాజు ప్రదానం చేశారు.

11 వందల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాలనీ రోడ్డును శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

నాయుంగం జరిగిన బహిరంగ సభలో అస్పృశ్యతా నిర్మూలన అవశ్యకతను వివరించే సాంస్కృతిక కార్యక్రమాలు జరగాయి.

జహీరాబాద్

జహీరాబాద్ పంచాయతీ సమితి కార్యాలయంలో ఏర్పాటయిన ఒక ప్రత్యేక సమావేశంలో మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి నరసింహారెడ్డి రంజోల్ గ్రామంలోని జిజియాస్ గ్రామాలలో సహకార సంఘం సభ్యులకు ఆరు రిక్షాలు ప్రదానం చేశారు.

పిరంగిఢేలోని అంబేద్కర్ సమష్టి వ్యవసాయ క్షేత్రం రైతులకు శాసన సభ్యుడు శ్రీ బాగారెడ్డి ఇదే సమావేశంలో ఐదు ఎలక్ట్రిక్ పంపు సెట్లు పంపిణీ చేశారు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇండియన్ బ్యాంకుల రుణ సహాయంతో ఈ పంపు సెట్లు జరిపి చేశారు.

మరపడిగలో మరొక ఇదే విధంగా సేద్యపు కులాల అర్థిక కార్పొరేషన్, ఇండియన్ బ్యాంకుల సహాయంతో విద్యుద్దీప మోటారును వెల కొల్పారు. మరపడిగలో మరొక ఇదే సంస్థలుండి పొందిన పదివేలరూపాయల రుణంతో రెండు సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన రైతులకు ఎడ్లవులు పంచిపెట్టారు.

నంగనూరు గ్రామంలో సమష్టి వ్యవసాయ క్షేత్రంలో వట్ సూత్ర పథకం నిధులతో రెండు సేద్యపుబావుల త్రవ్వకం పని జరుగుతున్నది. వీరంలి బాగు త్రవ్వకం బాగుగా చేయించి గండి పరిమ్మతుపనికూడా ప్రారంభించారు ఈపనికికూడా వట్ సూత్ర పథకం కింద నిధులు మంజూరుచేశారు

బాలరులకు నెలాన్‌దారం బహూకరించారు.

నారాయణఖేడ్

నారాయణఖేడ్ పట్టణం హరిజనవాడలో పొంగిన సంక్షేమదినం సందర్భంగా పెద్దు కార్యక్రమాలు అమలు జరిపారు

శాసనసభ్యుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి తహసీల్దారు శ్రీ వెంకటాచారి ఇన్‌చార్జి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ డి వారాయణరెడ్డి సిద్దాపూర్ పాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రీ చరణ్ కుమార్ పర్యటన ఆలమేలిలో ఈ కార్యక్రమాలు ఉత్సాహంతో అమలు జరిపారు. హరిజన యువతీయువకులకు విద్యాబోధనకై కరయోజన విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు శాసనసభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ఈ సందర్భంలో పసంగిస్తూ సేద్యానికి అదునికి పద్ధతులు అవలంబించాలని హరిజన రైతులకు హితవు చెప్పారు.

రెండు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు పంచిపెట్టారు.

రాయికల్ గ్రామంలో మూడు సేద్యపు బావుల త్రవ్వకం ప్రారంభించారు. హరిజన రైతులకు వందలసాల రసాయనిక ఎరువులు పంచిపెట్టారు. 503 హరిజన కుటుంబాలకు కుట్టుబాలకు వివేశన స్థలాల పట్టాలను శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రదానం చేశారు. 11 మంది హరిజనులకు సేద్యపు భూముల పట్టాలను తహసీల్దారు శ్రీ వెంకట్రాజు ప్రదానం చేశారు.

11 వందల రూపాయల ఖర్చుతో నిర్మించిన కాలనీ రోడ్డును శాసన సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

నాయుంగం జరిగిన బహిరంగ సభలో అస్పృశ్యతా నిర్మూలన అవశ్యకతను వివరించే సాంస్కృతిక కార్యక్రమాలు జరగాయి.

రామాయంపేట

రామాయంపేట సమితిలోని నిజాంపేట గ్రామంలో సామాజిక సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఒక సామూహిక బావికి, ఒక నీళ్ళబావికి ప్రారంభోత్సవం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ ఏ వి. రావు దండారెడ్డి, బి డి వో శ్రీ అబ్దుల్ అర్వర్యాన హరిజన రైతులకు 200బస్తాల ఎరువులు పంపిణీ చేశారు హాస్టళ్లలోని బాలబాలికలకు దుస్తులు, పలకలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

ఇరాక్ అవసరాలను బట్టి నిపుణులను పంపడానికి ఇండియా అంగీకారం

బాగాద్, జనవరి 22 (పి టి ఐ)

వ్యవసాయం, పరిశ్రమలు, జరిగేషన్, నిర్మాణ రంగాలలో నిపుణులైన 4వందల మందిని ఇరాక్‌లో పని చేయడానికి భారత దేశం ఇప్పటివరకు పంపించినది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పర్యటనానంతరం జారీ చేసిన సంయుక్త ప్రకటనలో ఇరాక్ అవసరాలనుబట్టి మరింత మంది నిపుణులను పంపి సహాయం చేయడానికి ఇండియా అంగీకరించినది

1978 ఏప్రిల్‌లో ఉభయ దేశాలు జరుగుతున్న అర్థిక, సాంకేతిక ఒప్పందం కింద భారత దేశం ఈ నిపుణులను పంపుతున్నది

కొత్తగా రెండు సాంకేతిక సంస్థల ఏర్పాటుకు, బాగ్దాద్‌లోని సాంకేతిక సంస్థ విస్తరణకు భారతదేశం అంగీకరించినది

దమురు పరిశ్రమ, వ్యవసాయం, రవాణా నీటి వనరుల అభివృద్ధి రంగాలలో ఇతోధిక సహకారానికి అంగీకరించడంతో భారత దేశం తప్పనిసరిగా నిపుణులను ఇరాక్ పంపవలసి ఉంటుంది.

సాంకేతిక నిపుణులేకాక అనేక మంది భారతీయ అధ్యాపకులు ఇరాక్ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నారు. ఇరాక్ సిబ్బందికి భారత్ దేశంలో శిక్షణ కొనసాగించడానికి ఇండియా అంగీకరించినది

భారతదేశం అంగీకరించిన పథకాల అమలు జాప్యం జరుగకుండా చూడాలని, ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన అర్థిక సహకార సమీక్షలో అంగీకరించారు

సహకార పథకాల వివరాలు తర్చించడానికి ఇరాక్ అధికారుల బృందం వచ్చే నెల ర

చమురు, ఖనిజాల అన్వేషణలో టాంజానియాకు సహాయం

సంయుక్త ప్రకటనలో ఇండియా హామీ

న్యూఢిల్లీ జనవరి 22 (పి టి ఐ)

రమణ, ఖనిజాల అన్వేషణలోను మత్స్య పరిశ్రమాభివృద్ధిలోను టాంజానియాకు సహాయం చేయడానికి భారతదేశం బాగ్దాన్ చేసినది

టాంజానియా రాష్ట్రపతి ఉపాధ్యక్షుడు అరాని రషీద్ ఫోమే శనివారం మనదేశంలో ఎనిమిదిరోజులు పర్యటించిన అనంతరం గతరాత్రి జారీచేసిన సంయుక్త ప్రకటనలో అభిప్రాయం పేర్కొన్నారు.

ఇరుదేశాల సంబంధాలలోను శనివారం పర్యటన ఎంతో ప్రముఖమైనది, ప్రాధాన్యము కలదీ అనికూడా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయరంగాలలో ఉభయదేశాల మధ్య సంపూర్ణ సహకారం కొనసాగుతూండటం పట్ల సంతృప్తి ప్రకటించారు ఇమ్మడి కమిషన్ గుర్తించిన లక్ష్యాలు ఎంతవరకు సాధించినవీ సమీక్షించడానికి తరచు సమావేశం కావాలని నిర్ణయించారు

అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితివల్ల ఏర్పడిన ఇబ్బందులు దృష్ట్యా, అరికి సాంకేతిక శాస్త్రీయ రంగాలలో వర్ధమాన దేశాలు మంచి సన్నిహితం కావాలని, పరస్పర లాభదాయకంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసారు ఐక్యరాజ్యసమితి ఆరవ ప్రత్యేక మహాసభల తీర్మానాలను అమలుచేయాలని కూడా విజ్ఞప్తి చేసారు

ఆసియా ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో వలసల నిర్మూలనకు సమగ్రంగా కృషి చేయాలని ఉభయపక్షాలు తమ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించారు

ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండించి, అరబ్ ప్రజల పోరాటానికి మద్దతు ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతి విచక్షణ విధానాలను గర్హించారు

టాంజానియాపర్యటనకు జట్టి అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 22 (పి టి ఐ)

టాంజానియాలో పర్యటనకు ఉపరాష్ట్రపతి జట్టి. టాంజానియా ఉపాధ్యక్షుడు కరామా ఆహ్వానాన్ని స్వీకరించారు.

కొల్లాపూర్‌లో భారత చైనా మిత్రమండలి మహాసభ

కొల్లాపూర్, జనవరి 22

భారత చైనా మిత్రమండలి మహాబూబ్ నగర్ జిల్లా శాఖ మహాసభ కొల్లాపూర్‌లో జరిగింది మహాసభ పాల్గొనడానికి ముందు దాదాపు 4000 మంది 'భారతచైనా మైత్రి వర్ధిల్లాలి' అని నినాదాలతో ఊరేగింపు జరిపారు

శ్రీశ్రీ, కాళీపట్ట, పద్మపాణి వెంకటేశ్వరు, శత్రుఘ్న, డాక్టర్ బాలకృష్ణయ్య, మాధవరావులు పసంగిస్తూ నేటి ఈ పరిస్థితిలో చైనాతో మైత్రి సంబంధాల అవశ్యకతను వివరించారు. సభలో ఈ కింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు

భారత చైనా సరిహద్దు మర్యాదనెత్తో మన ప్రభుత్వమే ముందుగా చైనాలోని తన రాయబారిని వెనక్కి పిలిపించుకొన్నదని ఒక తీర్మానంలో ఆరోపిస్తూ సంబంధాల పునరుద్ధరణ కోసం యివ్వడు మన ప్రభుత్వమే తన రాయబారిని చైనాకు పంపించాలని సూచించారు

'సికింద్రాబాద్ కుట' కేసులో జరికించి భారత చైనా మిత్రమండలి రాష్ట్ర కార్యదర్శి కె వి రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు నారాయణరావు, కోదేశ్వర రావు, ఎం. టి ఖాన్‌ల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని ఒక తీర్మానంద్వారా కోరారు

యు.జి.సి. కమిటీ ఉస్మానియా అభివృద్ధి పథకాల తనిఖీ

హైదరాబాద్ జనవరి 22 (పి.టి.ఐ)

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ బృందం సభ్యుల ప్రత్యేక రాష్ట్ర విశ్వవిద్యాలయాల మధ్య సంగం ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి పరిశోధనా పథకాలను రెండురోజులాంపాటు తనిఖీ చేసినది

ఈ సంగానికి డాక్టర్ ఎస్ శోవాల్ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం వి రాజగోపాల్‌తో సహా 18 మంది సభ్యులు ఉన్నారు. ఈ నెల 20వ తేదీన ఈ సంగం ఇక్కడికి వచ్చినది.

వైస్-ఛాన్సలర్‌తోను, వివిధ శాఖాధిపతులతోను, కళాశాల కళాశాలల ప్రిన్సిపాళ్లతోను వారు చర్చలు జరిపారు వివిధ కళాశాలలను, యూనివర్సిటీలో శాఖలను వారు సందర్శించారు.

చంద్రికాపూర్‌లో దొంగల బెడద: సత్వరచర్యలకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 22

నగరంలోనిచంద్రికాపూర్ కాలనీలో 20వ తారీఖున ఇటీవల ఒకేరాత్రి మూడు ఇళ్లలో దొంగలు ప్రవేశించడం, తరచు ఇలాగే దొంగతనాలు జరుగుతూ ఉండటం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని పోలీసు అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రజల భయాందోళనలు తొలగిపోయేట్లు చేయాలని చంద్రికాపూర్ యువజన వ్యాయామశాల ప్రధాన కార్యదర్శి శ్రీ పృథ్వీరాజ్, లొంబెలగూడ పౌర సంక్షేమ సంగం సంఘాధారు సి ని మా ఉద్యోగుల సంగం ప్రధాన కార్యదర్శి సలామ్‌సహీదీ వేర్వేరు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

వర్ణవిచక్షణపట్ల అమెరికా నిష్క్రియత్వం: మొబుటో విమర్శ

కిన్‌షాసా, జనవరి 22 (ఎ ఎఫ్ పి)

ఆఫ్రికాకు వలసపాలననుండి విముక్తి కలిగించడానికి అమెరికా ఏమీచేయలేదని జాయిర్ అధ్యక్షుడు మొబుటో సెసెసెకో ఆరోపించారు

కిన్‌షాసాలో జరిగిన ఐదవ ఆఫ్రికా అమెరికా మహాసభలో మాట్లాడుతూ మొబుటో అవిరళంగా అన్నారు ఆ మహాసభకు అమెరికా పార్లమెంటుసభ్యులు 27 మంది ఆఫ్రికాదేశాల ప్రతినిధులు 16 మంది హాజరైనారు ఆఫ్రికాలో అమెరికా విధానంపై పరిశీలన జరపడానికి ప్రధానంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడిన దని తన ఉద్దేశ్యంలో అమెరికా వేదికూడ ఉంటుంది అనే ప్రశ్న ఇప్పుడు అనుమానిస్తున్నదని మొబుటో అన్నారు.

గతంలో ఆఫ్రికాకు అమెరికా ఆర్థిక సహాయమిచ్చినందుకు మొబుటో కృతజ్ఞతలర్పించారు. ముఖ్యంగా బెల్జియన్ కాంగో స్వతంత్రమైన తర్వాత ఐక్యరాజ్యసమితి శాంతి రక్షణదళం వ్యయం కింద సహాయం అందజేసినందుకు ఆయన కృతజ్ఞతలర్పించారు అమెరికా పార్లమెంట్ సభ్యులనుద్దేశించి పసంగిస్తూ శాంతికాముకులైన మీ దేశం ప్రజలు ఆఫ్రికాలో వసలపాలనను వర్ణవిచక్షణను తొలగించడానికి ఏమీచేయకపోవడం విచారకరమైన విషయం అని అన్నారు

పాల్వంచమనుగూరు రైల్వేలైన్ సర్వేపూర్తి

భద్రాచలం, జనవరి 22 (హి స)

